గిర్మాజీపేట: 25వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

కరీమాబాద్: కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న శ్రేణులు

నర్సంపేట రూరల్ : గురిజాలలో ..

కాశీబుగ్గ: పైడిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

# ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

- గులాబీ మయమవుతున్న కాలనీలు
- ఇంటింటా ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు
- కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన
- ప్రజల నుంచి సానుకూల స్పందన

గిర్మాజీపేట/కరీమాబాద్/పోచమ్మమైదాన్/హసన్‌పర్తి, మే 8: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంది. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థులైన మారెపల్లి సుధీర్‌కుమార్, మాలోత్ కవితను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా

పోచమ్మమైదాన్: 22వ డివిజన్‌లో..


హసన్‌పర్తి : అంబేద్కర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ దివ్యారాణి, పార్టీ కార్యకర్తలు

గీసుగొండ : కొమ్మాలలో ..

కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు బుధవారం వరంగల్ 25వ డివిజన్‌లో 36వ బూత్ కన్వీనర్ జెట్టి రాజ్‌కుమార్, 29వ డివిజన్‌లో కొడకండ్ల సదాంత్, 33వ డివిజన్‌లో మణెక్క ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అలాగే, వరంగల్ 32వ డివిజన్‌లో పల్లం పద్మ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, నాయకులు పరదేశి రాజేశ్, మాటేటి శ్యామ్, దస్తగిరి పాల్గొన్నారు. అలాగే, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ నర్సంపేట మండలంలోని గురిజాల, రామవరంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం కొమురయ్య, అన్న రాజమల్లు, చిన్నపెల్లి నర్సింగం, రవి, రాజు పాల్గొన్నారు. సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ వరంగల్ 22వ డివిజన్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివకుమార్, బూత్ కన్వీనర్లు, నాయకులు కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ వరంగల్ 65 డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్, మునిపల్లిలో కార్పొరేటర్ గుగులోత్ దివ్యారాణి రాజునాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నద్దునూరి నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దామెర సాగర్, నాగార్జున, నిరంజన్, శ్రవణ్, కళ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే తెలంగాణ వాదం

కాశీబుగ్గ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ వాదాన్ని బతికించాలని తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉద్యమకారుడు జన్ను సారంగపాణి (జేఎస్‌పీ) కోరారు. వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని 124వ బూత్ కన్వీనర్ జన్ను రాంబాబు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో జన్ను కరుణాకర్, రాజు, తడుగుల అశోక్, రవి, బబ్బులు, జన్ను సురేశ్, యాకోబు పాల్గొన్నారు. అలాగే, 14వ డివిజన్ బాలాజీనగర్ 117వ బూత్ వినాయకకాలనీలో పత్రి రాజపోశాలు, గంధం గోవిందు, పస్తం రాజేశ్, కాలనీవాసులు పార్కి సమ్మయ్య, రాజేందర్, సతీశ్, రాజు, నెహ్రూ, విశ్వనాథం, అన్వర్‌పాషా, షేక్ మహ్మద్, భాస్కర్, రమేశ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 19వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్, కాశీబుగ్గలో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో క్యాతం రంజిత్, బానోత్ కిరణ్‌నాయక్, రాజు, చెన్నూరి కిశోర్, పులిచేరి రమేశ్, చిరంజీవి, నాసం హరీశ్, జేపీ పాపయ్య, రాజ్‌కిరణ్, బాలు, వరుణ్, కేతిరి సమ్మక్క, హైమావతి తదితరులు ప్రచారం చేశారు.

**పరకాల :** పరకాల పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణ ప్రజలకు లబ్ధిచేకూరుతుందని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే ఇబ్బందులు తప్పవని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో మంటగలిసిపోయిందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

**గీసుగొండ :** వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోసం మండలంలోని కొమ్మాల, 16వ డివిజన్ ధర్మారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా జోరుగా ప్రచారం నిర్వహించారు. మండల నాయకులు సుంకరి శివకుమార్, వీరాటి రవీందర్‌రెడ్డి, లెనిన్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మళ్లీ మోసపోవద్దని కోరారు. ప్రచారంలో నాయకులు నాగయ్య, ప్రసాద్, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**హనుమకొండ చౌరస్తా :** బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని 4వ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కంజర్ల మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో 4వ డివిజన్ జ్యోతిబసునగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ధర్మసాగర్ :** బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ గెలుపు కోసం బుధవారం మండలంలోని ఎలుకుర్తి, సోమదేవరపల్లి, మల్లక్‌పల్లి, పెద్దపెండ్యాల, ధర్మసాగర్, నారాయణగిరి, కేశవనగర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచిన సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జోగు శేఖర్, ఎంపీటీసీ లక్క సునీత, బేరే మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


హనుమకొండ చౌరస్తా: 4వ డివిజన్ జ్యోతిబసునగర్‌లో ..

ధర్మసాగర్ : ఎలుకుర్తిలో..

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, చిత్రంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్‌కుమార్

## మోసకారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : ధర్మారెడ్డి

దామెర, మే 8: ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో మండలంలోని దుర్గంపేటకు చెందిన చెల్పూరి చంద్రయ్య, మోతె శ్రీనివాస్, ముదురుకోళ్ల రాజశేఖర్ కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. తిరిగి వారు మాజీ ఎమ్మెల్యే, వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎం.సుధీర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ విధానాలు, బీజేపీ కుట్రలను గమనించి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు గండు రామకృష్ణ, నూకల వీరేశం, పుచ్చకాయల రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్ రెడ్డి

## ఏ పార్టీ కావాలో ప్రజలే తేల్చుకోవాలి

**ఐదేళ్లలో నర్సంపేటను అభివృద్ధి చేశా ■ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, మే 8: నిత్యం ప్రజాభివృద్ధిని కాంక్షించే బీఆర్ఎస్ కావాలా లేదా 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని బీఆర్ఎస్ మానుకోట ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలిచ్చిన ఆశీర్వాదంతో తాను ఐదేళ్లలో నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి గోదావరి నీళ్లు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పట్టణానికి 450 పడకల ఆసుపత్రిని తీసుకొచ్చినట్లు చెప్పారు. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌తోపాటు జంక్షన్లు, సీసీరోడ్లతో పాటు చరిత్రలో నిలబడేలా మెడికల్ కళాశాల, జిల్లా దవాఖాన ఏర్పాటు చేశామన్నారు. మోసపూరిత కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి మాలోత్ కవితను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ మండలాల అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, అనుబంధ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తే మరింత అభివృద్ధి : ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

గీసుగొండ/ఆత్మకూరు, మే 8: దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గీసుగొండ మండలం శాయంపేట, కోనాయిమాకులలో బుధవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఏఐసీసీ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి పదేళ్లలో చేసిందేమీ లేదని విమర్శించారు. పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, ఎంపీపీ సౌజన్య, ఎంపీటీసీలు కాయిత భిక్షపతి, కొమాల, ప్రవీణ్, వజ్ర రాజు పాల్గొన్నారు. ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి, ఆత్మకూరు, గూడెప్పాడ్, మల్కాపేట గ్రామాలల్లో బూత్‌స్థాయి సమావేశాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు. కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు రవీందర్ ద్యాలీ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బీరం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోదాంను పరిశీలిస్తున్న ఎన్నికల ప్రత్యేక అధికారి నవీన్ విద్ది

## నిబంధనల మేరకే ఈవీఎంల కమిషనింగ్

**కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక అధికారి నవీన్ విద్ది**

కాశీబుగ్గ, మే 8: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈవీఎంల కమిషనింగ్‌ను ఎన్నికల నిబంధనల మేరకే నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక అధికారి నవీన్ విద్ది అన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని గోదాంలను బుధవారం ఆమె అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి సందర్శించారు. వరంగల్ తూర్పు, వర్ధన్నపేట సెగ్మెంట్లలోని ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. లాక్‌బుక్ రిజిస్టర్, డిఫెక్టివ్ ఈవీఎంల ధ్రువీకరణ, సింబల్ యూనిట్ రిజిస్టర్, సీల్డ్ రిజిస్టర్‌ను పరిశీలించి, భద్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ సెగ్మెంట్లలోని ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, విజయ్‌సాగర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కాలభైరవ విగ్రహం ధ్వంసం

పోచమ్మమైదాన్, మే 8: దేశాయిపేటలోని షిరిడీ సాయిబాబా ఆలయ ఆవరణలోని కైలాసగిరిలో ప్రతిష్ఠించిన కాల భైరవుడి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి ధ్వంసం చేశారు. ఈ మేరకు వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ బుధవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధ్యులను త్వరలోనే పట్టుకుంటామని, అందరూ ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఆయన సూచించారు. వారి వెంట కార్పొరేటర్ కావటి కవిత, సీఐ మచ్చ శివకుమార్, నాగార్జున, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ బోల్తా.. కూలీలకు గాయాలు

పర్వతగిరి, మే 8: బట్టుతండాకు చెందిన కూలీలు ఉపాధిహామీ పనులకు ట్రాక్టర్‌లో వెళ్తుండగా బోల్తా పడడంతో గాయాలైన ఘటన బుధవారం బంజారకుంట వద్ద జరిగింది. దీంతో హసావత్ లలిత, హసావత్ ఇకమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. హసావత్ కమిలీ, బద్రి, శాంత, నీలమ్మ, విజయ, బుజ్జి స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధితులను పరామర్శించారు.

## ఓటుహక్కుపై అవగాహన సదస్సు

పోచమ్మమైదాన్, మే 8: వరంగల్ గోపాలస్వామి గుడి ఆవరణలోని తోట మైదానంలో ఓటు వినియోగంపై బుధవారం అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, యువకులకు ఓటుహక్కుపై వివరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి, ఎన్ సదానందం, కందుల గోవర్ధన్, వెంకటమల్లు, నరసింహరాములు, రాజమౌళి, ఏ రాజేంద్రప్రసాద్, మోహన్ పాల్గొన్నారు.

## కరాటే కోచ్‌కు అంతర్జాతీయ గుర్తింపు

మణికంఠ

పోచమ్మమైదాన్, మే 8: వరంగల్ కొత్తవాడకు చెందిన తెలంగాణ కరాటే కోచ్ గడదాసు మణికంఠకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. మణి మార్షల్ ఆర్ట్స్ అండ్ ఫిట్నెస్ అకాడమీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మణికంఠ ఈ సంవత్సరం ఉత్తమ మార్షల్ ఆఫ్ కోచ్‌గా గుర్తింపు పొందారని గ్లోబల్ వరల్డ్ రికార్డ్స్, వరంగల్ స్పోర్ట్స్ సర్వీసు సంస్థ నిర్వాహకులు తెలిపారు.

## మార్కెట్‌కు ఆరు రోజులు సెలవు

కాశీబుగ్గ, మే 8: ఎనుమాముల మార్కెట్‌కు ఆరు రోజులు సెలవు ఇస్తున్నట్లు కార్యదర్శి ధరావత్ రెడ్డినాయక్ తెలిపారు. శుక్రవారం నుంచి 15వ తేదీ వరకు సెలవులు ప్రకటించామని, 16 నుంచి మార్కెట్‌లో క్రయవిక్రయాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న ఆర్వో ప్రావీణ్య

## ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**■ 20 పోలింగ్ కేంద్రాలకు ఒక అధికారి ■ వరంగల్ ఆర్వో పీ ప్రావీణ్య**

ఖిలావరంగల్, మే 8: ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు పూర్తి చేసి ఈ నెల 13న ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని వరంగల్ ఆర్వో పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో బుధవారం ఆమె సహాయ రిటర్నింగ్ అధికారులతో సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు పూర్తిగా కల్పించాలన్నారు. పోలింగ్‌కు 72 గంటల ముందు పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్‌కు ఒక రోజు ముందే పోలింగ్ కేంద్రంలో వసతులు చూసుకోవాలన్నారు. ప్రతి 20 పోలింగ్ కేంద్రాలకు ఒక అధికారిని, అసెంబ్లీ నియోజకవర్గానికి జిల్లాస్థాయి అధికారిని నియమించి, ప్రతి రెండు గంటలకోసారి ఓటర్ల నమోదు శాతం నివేదికను పంపించాలన్నారు. ఒకరోజు ముందే అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. సమీక్షలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, సంధ్యారాణి పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ గడువు పెంపు

పోస్టల్ బ్యాలెట్ గడువును ఈ నెల 10 వరకు పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని ప్రావీణ్య తెలిపారు. వరంగల్ పార్లమెంటు పరిధిలో జారీ చేసిన 12,710 పోస్టల్ బ్యాలెట్లలో ఇప్పటి వరకు 9,544 మంది ఓటేసినట్లు తెలిపారు.

## స్టోరేజ్ రూమ్‌లోకి సింబల్ లోడింగ్ యూనిట్లు

హనుమకొండ, మే 8: కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టోరేజ్ రూమ్‌లో సింబల్ లోడింగ్ యూనిట్లను బుధవారం భద్రపరిచారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రెండో దశ ఈవీఎంల ర్యాండమైజేషన్, కమిషనింగ్ ప్రక్రియ పూర్తిచేసిన తర్వాత ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు సింబల్ లోడింగ్ యూనిట్లను వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి, పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రతినిధులు, ఈసీఐఎల్ ఇంజినీర్ల సమక్షంలో జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎల్‌యూ స్టోరేజ్ రూమ్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి, ఈవీఎంల ప్రత్యేక అధికారి నవీన్ దిడ్డి అధికారుల సమక్షంలో భద్రపరిచారు. కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, డిప్యూటీ తహసీల్దార్ జన్ను శ్యాంకుమార్, ఈసీఐఎల్ ఇంజనీర్ కొయ్యడ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు రాకుండా చూడాలి

శాయంపేట, మే 8 : ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఎన్నికల ప్రత్యేక అధికారి సంజీవరావు అధికారులకు సూచించారు. మండల పరిషత్‌లో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు, రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 42 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటిల్లో తాగునీరు, టెంట్, ర్యాంప్, విద్యుత్ సౌకర్యాలు, విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి భోజన వసతి, మూత్రశాల ఏర్పాటు చేయాలన్నారు. తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీవో ఫణిచంద్ర తదితరులు ఉన్నారు.

## శ్వేతార్కలో రేపటి నుంచి వసంతోత్సవాలు

కాజీపేట, మే 8 : పట్టణంలోని శ్వేతార్క మూలగణపతి ఆలయంలో ఈనెల 10 నుంచి 14 వరకు స్వామివారి 26వ వసంతోత్సవం (పుట్టిన రోజు) ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వైదిక కార్యక్రమ నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణశర్మ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామివారి వసంతోత్సవాలను ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వామివారి పుట్టినరోజు సందర్భంగా 14వ తేదీన సాయంత్రం 6.30 గంటలకు సిద్ధి, బుద్ధి సమేతంగా స్వామికి మహా కల్యాణోత్సవం, మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ అయినవోలు వేంకటేశ్వరశర్మ, సాయికృష్ణశర్మ, మేనేజర్ లక్క రవి పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్‌రెడ్డి

వరంగల్, మే 8 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం బుధవారం ప్రకటించింది. బీజేపీలో నాలుగు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఆయన్ను బీజేపీ బరిలో నిలిపింది. ఆయన గతంలో ఇదే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో మళ్లీ బీజేపీ తరపున ప్రేమేందర్‌రెడ్డి బరిలోకి దిగుతున్నారు.

## రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రఘుపాల్‌రెడ్డి

హనుమకొండ, మే 8: తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి-3గా హనుమకొండ రెవెన్యూ కాలనీకి చెందిన కట్టా రఘుపాల్‌రెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రఘుపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## మంత్రి సురేఖ ఆరోపణలు అవాస్తవం : ఎంపీపీ సౌజన్య

గీసుగొండ, మే 8: తనపై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య అన్నారు. బుధవారం కోటగండి సాయిబాబా, మైసమ్మ తల్లి వద్ద ఆమె తడిబట్టలతో ప్రమాణం చేశారు. ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేసిన మురం దందాతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించేలా తాను ఏ రోజూ వ్యవహరించలేదని చెప్పారు. మంత్రి కొండా సురేఖకు తన గురించి తప్పుడు సమాచారం ఇచ్చిన నాయకులకు దమ్ముంటే వారు ప్రమాణం చేసి నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. పార్టీ కోసం మాత్రమే తాను పనిచేసినట్లు వివరించారు. చల్లా ధర్మారెడ్డితో తనకు ఎలాంటి లోపాయికారి ఒప్పందాలు లేవని, ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసమే పనిచేసినట్లు తెలిపారు.

## ఇనుప స్టూల్ మీద పడి చిన్నారి మృతి

కాజీపేట, మే 8: ప్రమాదవశాత్తు ఇనుప స్టూల్ మీద పడి చిన్నారి తీవ్రంగా గాయపడి దవ